WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, అక్టోబర్ 23, 2024 | సంపుటి - 21 | సంచిక 35 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

### నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత

### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

02

**న్యూఢిల్లీ,అక్టోబర్22(నినాదం):** ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని





ఒక్కో డాక్యుమెంటు
లక్షతో కమిట్మెంటు
ఆ సబ్ రిజిస్ట్రారుకు నో రూల్స్

# అడ్డదారి ఆణిముత్యాలు..

# పెద్దోళ్ల సమర్థింపులు..

## రిజిస్ట్రేషన్ శాఖలో బరితెగింపు

## కరీంనగర్‌లో క్రమశిక్షణ కరువు

సంస్థ ఏదైనా దాని నియమనిబంధనలకు లోబడి ఉద్యోగి సాధించిన లక్ష్యం తన సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. కరీంనగర్ రిజిస్ట్రేషన్ శాఖ మాత్రం దానికి భిన్నంగా ఉంది.ఎవరైతే అత్యంత అవినీతి,అక్రమాలకు పాల్పడి కోట్లు గడిస్తారో వారే ఉత్తములవుతున్నారు. ఉన్నతాధికారుల అనుగ్రహాన్ని పొందుతున్నారు. ఆర్జీదారులనుండి రెండుచేతులా కోట్లాది రూపాయలు గుంజి సవ్యసాచి అనిపించుకుంటున్నారు. పనిష్మెంటుకు బదులు ప్రమోషన్లు..., అనుకున్న ప్రాంతానికి బదిలీలు పొందుతున్నారు. అలా నిబంధనల్ని ఉల్లంగించి ఎన్ని అక్రమాలు చేసినా, పైనుండే పెద్దలు రక్షించే సరికి అక్కడి అక్రమాలు మరింత అధికమవుతున్నాయి సరికదా ఆగడం లేదు. ఈ నేపథ్యంలో గత మూడునెలలుగా కరీంనగర్ జోన్ రిజిస్ట్రేషన్ శాఖ పై 'నినాదం' స్పెషల్ ఫోకస్ పెట్టింది. అనేక అవకతవకల్ని ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చింది.ఐనా చర్యలు లేకపోవటం చిదంబర రహస్యంగా మిగిలింది.

### వెలుగుచూసిన అధికారుల అక్రమాలు

### కానరాని క్రమశిక్షణా చర్యలు

### ఉన్నతాధికారుల తీరుపై అనుమానాలు

**కరీంనగర్ / పెద్దపల్లి - (నినాదం ):**

పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ రిజిస్ట్రారు ప్రియాంక 257/2020 జీవోను ఉల్లంఘించి వేలాది డాక్యుమెంట్లు చేయగా,దీనిపై నినాదం తగిన ఆధారాలతో పలు కథనాలు ప్రచురించింది.విషయాన్ని జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకోవటంతో తప్పనిసరి పరిస్థితుల్లో పై బాధ్యులు ఆడిటింగ్ కు ఆదేశించారు. కాగా నిబంధనలకు విరుద్ధంగా 36 డాక్యుమెంట్లు చేసినట్లు పూర్తి ఆధారాలతో ఆడిట్ బృందం తేల్చింది. దీని ఆధారంగా ఆమెపై చర్యలు చేపట్టాల్సిఉండగా మూడు నెలలు దాటుతున్నా అది జరగలేదు.పైగా ఆమెకు షోకాజ్ నోటీసు ఇచ్చాము రిప్లై రాగానే చర్యలు చేపడతామని డిఐజి తెలపటం పలు అనుమానాలకు తావిస్తోంది. పెద్దపల్లి గత ఇంచార్జి సబ్ రిజిస్ట్రారుపై కూడా అనేక ఆరోపనలున్నాయి. కలెక్టరేట్ ముందుగల ఇరవై ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ విషయంలో అవకతవకలు జరిగినట్లు స్థానిక ఆటో యూనియన్ సభ్యులు ఫిర్యాధులు చేసారు. అదే విధంగా ప్రభుత్వ అనుమతిలేకుండా సుమారు నాలుగు ఎకరాల భూమి క్రయ విక్రయాలు జరిపినట్లు కూడా ఫిర్యాధులందాయి.ఇక డిఐజి కార్యాలయంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ విజయ భాస్కర్ సైతం రామగుండం తరహాలోనే అనేక డాక్యుమెంట్లలో అవకతవకలకు పాల్పడ్డట్లు ఫిర్యాధులున్నాయి.

#### ఆణిముత్యాలపై కలెక్టర్లకే ఫిర్యాదులు.!

కరీంనగర్,పెద్దపల్లి జిల్లాల్లో బాధితులు నేరుగా కలెక్టర్లనేకలిసి ఫిర్యాధులు చేస్తున్నారు. సదరు కలెక్టర్లు సైతం ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు.ఒక దశలో పెద్దపల్లి కలెక్టర్ ఓ ఫిర్యాధు విషయంలో ఆయనే స్వయంగా వెళ్లి కార్యాలయాన్ని తనిఖీచేసారు. సంభంధిత శాఖలో జిల్లా రిజిస్ట్రారు,డిఐజి మొదలగు ఉన్నతాధికారులున్నా బాధితులు కలెక్టర్లను ఆశ్రయించటం గమనార్హం.

#### ఆరోపణలున్నోళ్లకే ఆశీర్వాదాలు.!

ప్రభుత్వ ఉద్యోగుల పైన ఏవైనా అవినీతి ఆరోపణలు వస్తే క్రమశిక్షణ చర్యల కింద ప్రాధాన్యత లేని చోటికి బదిలీనో,లేక లూపు లైన్లోనో పెడతారు. దానికి భిన్నంగా రామగుండం సబ్ రిజిస్ట్రారుకు మంచిర్యాల పోస్టింగు ఇచ్చారు. పెద్దపల్లి ఇంచార్జి సబ్ రిజిస్ట్రారుగా విధులు నిర్వహించిన తాజా మాజీ అధికారి కుమార్ అనే జూనియర్ అసిస్టెంటు అనేక అక్రమాలకు పాల్పడగా, ఐజి, నోడల్ డిఐజి, కరీంనగర్ డిఐజి లకు అనేక ఫిర్యాదులందాయి.ఇతని పై చర్యలు చేపడితే ప్రమోషన్ కు ఆటంకమవుతుందని డిఐజి కార్యాలయానికి అటాచ్ చేసుకుని కాపాడుతున్నారనే విమర్శలున్నాయి. డిఐజి కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంటు విజయభాస్కర్ విషయంలోనూ ఎన్ని ఆరోపణలున్నా చర్యలు చేపట్టకపోగా అక్కడక్కడే పోస్టింగులు ఇస్తున్నట్లు విమర్శలున్నాయి. అదేవిధంగా జూలైలో జరిగిన సాధారణ బదిలీల్లో అవకతవకలు జరిగినట్లు మంత్రి దృష్టికి వెళ్లడంతో విచారణ అనంతరం కొందరు రిజిస్ట్రారు,జిల్లా రిజిస్ట్రార్లను ఇటీవల మరోసారి బదిలీచేసారు.

## నేడు రామగుండం కార్యాలయం ప్రారంభం


ఇచ్చంత్రం
రిజిస్ట్రేషన్ శాఖలో ఇష్టారాజ్యం
నినాదం

### హాజరు కానున్న ప్రముఖులు

**గోదావరిఖని అక్టోబరు 22(నినాదం):** రిజిస్ట్రేషన్ సేవల్ని స్థానికంగా ప్రారంభించాలని నినాదం జరిపిన అక్షర కృషి ఫలించింది. 19 నెలల క్రితం మంజూరై జిల్లా కేంద్రంలోనే కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రారు కార్యాలయం ఎట్టకేలకు నేడు రామగుండంకు రానుంది. మండల కేంద్రంలో గల పాత ఎంపిడిఓ భవనంలో ఏర్పాటు చేసిన నూతన సబ్ రిజిస్ట్రారు కార్యాలయాన్ని నేడు స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,ఐజి జ్యోతి బుద్ధ ప్రకాష్ ,ఇతర ప్రముఖులు ప్రారంభించనున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ల విషయంలో రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల కష్టాలు తొలగనున్నాయి.


రామగుండం నూతన సబ్ రిజిస్ట్రారు కార్యాలయం



## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్

### ఇంజినీర్లు, ఉన్నతాధికారులను విచారించనున్న జస్టిస్ పీసీ ఘోష్

**హైదరాబాద్,అక్టోబర్22(నినాదం):** కాళేశ్వరం వ్యవహారంలో బుధవారం నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. తరువాయి2లో

### పార్లమెంట్ తరహాలో

## అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కెటిఆర్ ఇఆర్సి వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్22(నినాదం):** పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. తరువాయి2లో




## వెట్టిచాకిరీ చేపిస్తారా..?

### సెలవులు కూడా ఇవ్వారా..?

- పోలీసు భార్యల ఆందోళన
- రోడ్డెక్కిన 4వ బెటాలియన్ కానిస్టేబుళ్ళ సతీమణులు
- ఒకే రాష్ట్రం.. ఒకే పోలీసు విధానం కావాలని డిమాండ్
- మామునూర్ లో భారీగా ట్రాఫిక్ జామ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** శాంతి భద్రతల పరిరక్షణలో తలమునకలయ్యే పోలీసుల భార్యలు ఆవేదనతో ఆందోళన బాట పట్టారు. మంగళవారం వరంగల్ జిల్లా మామునూరు 4వ బెటాలియన్ క్యాంప్ వద్ద కానిస్టేబుళ్ల భార్యలు నిరసన చేపట్టారు. తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగంలో పనిచేస్తున్న పోలీసు యంత్రాంగానికి వారి వారి కుటుంబాలతో తరువాయి2లో



## ఇసుకలో దళారీ రాజ్యం

- నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం
- అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు
- రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు

**కరీంనగర్,అక్టోబర్22(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలుదారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల ▸▸తరువాయి2లో..

## ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

- మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత
- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

2లో..




**హైదరాబాద్,అక్టోబర్22(నినాదం):** ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి.



### సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

#### హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన

**హైదరాబాద్ :** సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. ▸▸వివరాలు 2లో..



### కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది

గెలవడంతో డబ్బులదే పెత్తనంగా మారింది

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య ఆవేదన

02

### జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

జీవన్‌తో మాట్లాడానన్న పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

02

### రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ

## కాళేశ్వరంపై నేటినుంచి క్రాస్ ఎగ్జామినేషన్

ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారణంగా విచారణ జరగనుంది.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిరచిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అనవారు.

## కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది

విశాఖపట్టణం:

మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీని ఆయన స్వగృహంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పరామర్శించారు. ఆంధ్ర ఉద్యమంలో ప్రజా ఉద్యమంలో యలమంచిలి శివాజీతో కలిసి పని చేశానని ఆయన తెలిపారు. సిద్ధాంతపర రాజకీయలు చేయకుండా కుల రాజకీయాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని.. రాజకీయాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని వెంకయ్యనాయుడు అన్నారు. శాసనసభకి రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నారని.. తాను రాజకీయాల్లో ఉన్నపుడు ప్రజలే డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని ఆయన వెల్లడిరచారు. తనకు 500 రూపాయలు ఇచ్చి ఎన్నికల ఖర్చుకు వినియోగించండి అని ప్రజలే డబ్బులు ఇచ్చే వాళ్లని వెంకయ్య తెలిపారు. సిద్ధాంతపర రాజకీయాలు ఇప్పుడు ఉన్న సమాజంలో కరువు అయ్యాయన్నారు. నేటి యువత సిద్ధాంతపర రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శాసనసభలో జరిగే విషయాలపై గ్రామాల్లో చర్చలు జరగడం లేదన్నారు. సోషల్ మీడియాలో కొంత మంచి కొంత చెడు జరుగుతుందని.. సమాచారాన్ని ఆయుధంగా వాడడం లేదన్నారు. ప్రసార సాధనాలకు, పత్రికలకు స్వేచ్ఛ నిజాయితీ ఉండాలని అన్నారు. అందుకే నేటి యువతకు అవగాహన చేయడానికే విద్యార్థులతో కాలేజీలకు వెళ్లి మాట్లాడుతున్నానని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలు, శాసనసభలో మాట్లాడే భాషలో మార్పు రావాలన్నారు. బూతులు తిట్టే రాజకీయ నాయకులకు బూత్‌లోనే సమాధానం చెప్పాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

## సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.


## జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

హైదరాబాద్ :

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణమని, అత్యంత విషాదకరమని హత్యపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సొంత అనుచరుడు హత్యకు గురి కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మనస్థాపానికి గురి అయ్యారు.. జీవన్ రెడ్డి బాధలో ఉండి అలా మాట్లాడారని తెలిపారు. తాను జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడనని.. పోలీసులతో మాట్లాడినట్లు చెప్పారు. హత్య చేసిన నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు.. హత్యపై విచారణ చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని పోలీసులకు చెప్పానన్నారు. సీనియర్ మంత్రిగా శ్రీధర్ బాబు జీవన్ రెడ్డి విషయాన్ని చూసుకుంటారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్ కార్యకర్త మార గంగారెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. అంత్యక్రియల కోసం గంగారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ క్రమంలో.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాబితాపూర్‌కు వచ్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం గంగారెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. సంతోశ్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు.. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ఈ క్రమంలో.. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని, ఆయన బాధలో ఉండి అలా తన ఆవేదన వ్యక్తం చేశారన్నారు.

## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

న్యూఢిల్లీ:




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు. 2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# వెట్టిచాకిరి చేపిస్తారా..?




**మొదటిపేజీ తరువాయి**

అనుభందం లేకుండా పోతోందని భార్యలను, పిల్లలను పట్టించుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని రోడ్డెక్కారు. సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా టీజీఎస్పీ పోలీసులను కూడా చూడాలని. తరుచూ బదిలీలు చేస్తుంటే పిల్లల చదువులపై ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పోలీసు విభాగాల్లో పని చేస్తున్న వారికి ఎలాంటి విధానం అమల్లో ఉందో టీజీఎస్పీ విభాగంలో పనిచేసిన పోలీసులకు కూడా అదే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### రోడ్డెక్కిన కానిస్టేబుళ్ల సతీమణులు

మామునూర్ 4వ బెటాలియన్ కానిస్టేబుళ్ల సతీమణులు రోడ్డెక్కిన తీరు సంచలనంగా మారింది. వీరంతా ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ నినాదంతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తమ భర్తలతో వెట్టిచాకిరి చేపిస్తున్నారని, సెలవులు ఇవ్వకుండా కుటుంబానికి దూరం చేస్తున్నారంటూ ధర్నాకు దిగారు. రిజర్వుడ్ పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కొత్త డీజీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే కానిస్టేబుల్స్‌కు వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనను ఆపేందుకు ఆర్టీఓ ఆఫీస్ నుంచి మామునూరు బెటాలియన్ వరకు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. కానిస్టేబుళ్ల భార్యలంతా రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

### ఏక్ పోలీసింగ్ విధానం అమలు చేయాలి

ఏక్ పోలీసింగ్ విధానం అమలు చేసి టీజీఎస్పీ కానిస్టేబుళ్ల విషయంలో కూడా సమన్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. నెలకోసారి సెలవులపై ఇంటికి వచ్చినా ఎప్పుడు మూవ్‌మెంట్ పేరిట కాల్ వస్తుందోనన్న భయంతోనే ఉంటున్నారని, కుటుంబంతో ఉన్నామన్న ఆనందం మాత్రం తమ భర్తల ముఖాల్లో కనిపించడం లేదన్నారు. క్యాంపుల్లో ఏర్పాటు చేసిన మెస్ లో ఆహారం సరిగా ఉండడం లేదని, నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరుచూ బదిలీలు జరుగుతుండడంతో స్థిరంగా ఉండలేకపోతున్నారని, దీంతో తమ బిడ్డల చదువులకు కూడా ఆటంకం కలుగుతోందని వివరించారు. తమ బాగోగులు చూసుకుంటారని తమ తల్లి దండ్రులు పెళ్లిల్లు చేస్తే భర్తలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితులే కాకుండా ఇంటికి వచ్చినప్పుడు భయం భయంగా కాలం వెల్లదీస్తున్నారన్నారు. దీంతో తాము పెళ్లి చేసుకొని కూడా భర్తలను కలవకుండా జీవించాల్సిన దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్డర్లీ వ్యవస్థ కొనసాగిస్తుండడంతో విధులతో సంబంధం లేని పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. క్యాంపులో గడ్డి పీకడం వంటి పనులు కూడా తమ భర్తలే చేయాల్సి వస్తోందని వాపోయారు.

# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

**మొదటిపేజీ తరువాయి**

ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను

ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రాసీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతోపాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎనఐస ీకి సహకరిస్తారని

రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడిరది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు పక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండిరగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.




# గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేయండి

**ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు**
**కర్ణిసేన బహిరంగ ప్రకటన....సోషల్ మీడియాలో వైరల్**

న్యూఢిల్లీ :

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడిరచాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే కమ్రంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# ఇసుకలో దళారీ రాజ్యం



**మొదటిపేజీ తరువాయి**

వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిరదని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

# పంట ఉత్పత్తుల్లో నాణ్యతపై దృష్టి పెట్టాలి

- రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు

**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** రైతులు పంట దిగుబడులపైనే కాకుండా పండించిన ధాన్యంలో నాణ్యత పెంచడంపైన దృష్టి సారించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, నల్లగొండ,మక్తపల్లి, పర్లపల్లి, అల్గునూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం అమ్మకానికి తీసుకు వచ్చిన ధాన్యాన్ని డిజిటల్ కాంటాలో తూకం వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, దిగుబడులు పెంచుకోవడం మంచిదేనని, అదే క్రమంలో పండించిన ఉత్పత్తుల్లో నాణ్యతను పెంచుకోవడం అంతే ముఖ్యమన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందే ధాన్యంలో



తాలు, మట్టి పెళ్లలు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యతను పట్టించుకోకుంటే నష్టపోవాల్సి వస్తుందని ఆయన రైతులు గుర్తు చేశారు. నాణ్యత విషయంలో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సన్న వడ్లలో దొడ్డు వడ్లు కలపడటం మంచి పద్ధతి కాదన్నారు. సన్నరకం వరి పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ500 రాయితీ ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ అలువాల కోటి, పోరండ్ల సింగిల్ విండో డైరెక్టర్ గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గోగూరి నర్సింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, నోముల అనిల్, వీర చంద్రారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, జి.తిరుపతి, పెంట వినోద్, మార్క నర్సయ్య, కాసర్ల సంపత్, టి.రమేశ్, పార్టీ నాయకులు జి.సంపత్ రెడ్డి, జ్యోతి,కొత్త శ్రీనివాస్, సింగం శ్రీనివాస్, కె.లక్ష్మినారాయణ రెడ్డి,పోలు రమేశ్, పోలు రాము,ఆసిఫ్ పాషా, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన యువజన విద్యార్థి సంఘ నేతలు



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల నూతనంగా నియమితులైన సత్తు మల్లేశం ను యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్ వారి కుమారుడు జన్మదిన వేడుక కు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేతలు అల్లెపు విజయ్ చెంచెల మణిదీప్ కమటం సందీప్ తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటకు పోటెత్తిన తెల్ల బంగారం

- కాటన్ మిల్లుల వద్ద బారులు తీరిన వాహనాలు



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణలో అతిపెద్ద వ్యవసాయ కాటన్ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట కు గత రెండు మూడు రోజులుగా తెల్ల బంగారం భారీగా రావడం కనబడుతుంది. వివిధ గ్రామాల నుండి రైతులు జమ్మికుంట మార్కెట్కు పత్తిని తీసుకొని వస్తున్నప్పటికీ మరి కొంతమంది రైతులు డైరెక్ట్ గా వారి పత్తిని విక్రయించడానికి నేరుగా పత్తి మిల్లులకు వస్తున్నారు. మంగళవారం పట్టణంలోని మంజునాథ కాటన్ మిల్లు కు పత్తి వాహనాల ల్లో రావడం జరిగింది. సుమారు కిలోమీటర్ వరకు వాహనాలు బారులు తీరి కనపడ్డాయి. జమ్మికుంట పత్తి మార్కెట్ లో సిసిఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం కానప్పటికీ రైతుల నుండి వ్యాపారులు డైరెక్ట్ గా కొనుగోలు చేయడంతో రైతులు తాము పండించిన పత్తి పంటను నేరుగా పత్తి మిల్లులకు అమ్ముకుంటున్నారు. బుధవారం (నేడు) జమ్మికుంట కాటన్ మార్కెట్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు అయ్యే అవకాశం ఉందని ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జమ్మికుంట పత్తి మార్కెట్లో పత్తి ధర క్వింటాలుకు 6800 ధర పలికింది. వాతావరణంలో వస్తున్న మార్పులకు రైతులు భయపడి పత్తిని వెంట వెంటనే అమ్ముతున్నట్లు సమాచారం.

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి మృతి బాధాకరం

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి గంగుల నర్సమ్మ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం పేర్కొన్నారు. నర్సమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగుల కమలాకర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థించారు.

## రోడ్డు ప్రమాదంలో జూనియర్ లైన్ మెన్ మృతి



**జమ్మికుంట, అక్టోబర్ 22,(నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. హుజురాబాద్ మండల పరిధిలోని తుమ్మనపల్లి గ్రామంలో జూనియర్ లైన్మెన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. హుజురాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన మ్యాదరి సాయి రమణ (30) ఆముదాల పల్లిలో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి 8 గంటల తర్వాత విధులు నిర్వహించి. తిరిగి స్వగ్రామమైన మల్యాలకు వెళ్తుండగా.. బ్రేక్ డౌన్ అయింది. మార్గమధ్యలో తుమ్మనపల్లి గ్రామం కాకతీయ కాలువ సమీపంలో స్పీడ్ బ్రేకర్ల వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో సాయి రమణ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలికి చేరుకొని పోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని. పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కమిషనరేట్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి






**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని పలు పాఠశాలలు కళాశాలలకు చెందిన దాదాపు 1000 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల సందర్శనార్థం పోలీసుశాఖలోని వివిధ విభాగాల పనితీరును తెలిపే విధంగా పరేడ్ గ్రౌండ్ నందు పలు స్టాల్ లను ఏర్పాటు చేశామన్నారు. వాటిల్లో పోలీసులు వాడే తుపాకుల ప్రదర్శన, పోలీసు జాగిలాల ప్రదర్శన, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్ , షీ టీమ్, ట్రాఫిక్ పోలీసుల పనితీరు, అల్లరి మూకలను చెదరగొట్టుటకు వాడే స్మోక్ గన్ లు , వజ్ర వాహనాలను కమాండ్ కంట్రోల్ వాహనాలను ప్రదర్శన కొరకు ఉంచామని వాటన్నిటిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ , శ్రీధర్ రెడ్డి , కుమార స్వామి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు శీ కార్తికేయ హాస్పిటల్‌లో ఉచిత బీఎండీ క్యాంప్

- ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- డాక్టర్ ముక్క శరత్ బాబు ఆర్థోపెడిక్ సర్జన్



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని శ్రీ కార్తికేయ హాస్పిటల్ లో నేడు ఉచిత బి ఎం డి క్యాంపు నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ డాక్టర్ ముక్క శరత్ కుమార్ ఎం ఎస్ ఆర్థోపెడిక్ సర్జన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఎముకల్లో పట్టుత్వం ఎంతుందో తెలుసుకునే పరీక్ష ఈ బి ఎం డి అని ఆయన అన్నారు. బోన్ మినరల్ డెన్సిటీ పరీక్ష ఖరీదు 2000 ఉంటుందని అలాంటి పరీక్షను నేడు మా కార్తికేయ హాస్పిటల్ లో ఉచితంగా నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇప్పుడు ఉన్న ఈ సీజనల్ వ్యాధుల తో ఎంతోమంది కీళ్లు ఎముకల నొప్పులతో బాధపడుతున్నారని ఈ పరీక్ష ద్వారా వారికి మంచి ఫలితం ఉంటుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని సరైన వైద్యం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని వారు తెలిపారు.

## అల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా ప్రారంభమైన అండర్ 19 చెస్, వాలీబాల్, పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక లాబాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో యస్.జి.ఎఫ్ అండర్ 19 చెస్, జడో, వాలీబాల్, ఉష పోటీల ప్రారంభోత్సవానికి యస్.జి.ఎఫ్ కార్యదర్శి మధు జాన్సన్ తో ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులు తప్పనిసరిగా క్రీడలలో పాల్గొని మానసిక ఉ ల్లాసాన్ని పెంపొందించుకోవాలని తద్వారా విద్యలో రాణించవచ్చని చెప్పారు. క్రీడా రంగాన్ని ఎంపిక చేసుకున్న వారు ఉద్యోగాలను సైతం సులభంగా సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడంలో సఫలీకృతమవుతారని చెప్పారు. అదేవిధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా నిపుణులైన అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ ఇప్పిస్తూ వివిద స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీలు సరిత, సుష్మ, రాజశేఖర్, చందు, నారాయణ, విష్ణు, జూడో అఫిషియల్స్ ఎల్వి రమణ, సి. మహేందర్, ఎం.శ్రీధర్, సాయిచందర్, సాయిరామ్ యాదవ్, శ్యామ్, యోగ అఫిషియల్స్ వి. కిష్టయ్య, రామకృష్ణ, ఆనంద్కిషోర్, స్వరూప చారి, ప్రవీణ్, ఉష అఫిషియల్స్, విద్యాసాగర, విక్రమ్, శ్రీనివాస్, వాలిబాల్ అఫిషియల్స్ శ్రీనివాస్, సతీష్, అశోక్, అనురెడ్డి, చెస్ అఫిషియల్స్ అనూప్ కుమార్, సుజన్, కె. అరుణ్, ఆర్. రేవిక్, నితన్, పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తా

- హెల్త్ కార్డులు మంజూరు కై కృషి చేస్తా
- భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డా.నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** రానున్న కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం తో పాటు సేవకుడిలా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రైవేటు, పాఠశాలల తో పాటు జూనియర్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న పట్టభద్రులతో సమావేశ మయ్యారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలు తాను విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడం తో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని వెల్లడించారు. తనకు ఒకసారి అవకాశంకల్పించి ఆధారిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమేత్తుతనని పునరుద్ఘాటించారు. పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని. ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని నిరుద్యోగులంతా నిరాశ నిస్పృహలతో ఇబ్బందులు వేరుకుంటున్నారని డిగ్రీలు, పీజీ లు బీఈడీలు పీహెచ్డీ లు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమానులు 3సంవత్సరాలనుండి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ డిప్యూటీ డిఈఓ లు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.. విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని యూనివర్సిటీలో ఇంకా బ్లాక్ బోర్డులపైనే పాఠాలు చెబుతున్నారని ప్రతి ఒక్క ప్రొఫెసర్ కు ఒక ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ నవంబర్ 6 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సత్యం గౌడ్ కవిత సంకల్నాని ఆవిష్కరించిన కలెక్టర్



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** పట్టణానికి చెందిన ప్రజాకవి రచయిత సామాజికవేత్త మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు,, తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రూపొందించిన కవితా సంకలనం.. పోలీసు అమరవీరులు పోషించిన పాత్ర, తరతరాలకు తరగని చరిత్ర... అనే కవిత సంకనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ఇందుకు ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. పోలీసులు సమాజానికి రక్షణ కవచం లాంటివారని అందుకే ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహించి, ప్రజలతో మమేకమయి, ప్రజల రక్షణ కొరకు అహర్నిశలు శ్రమిస్తు, శాంతి భద్రతలు కాపాడుతున్న పోలీసుల పాత్ర సమాజంలో అతి కీలకమైంది అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు ప్రజలు సహకరిస్తూ నిజాయితీగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భవాన్ని లవర్చుకొని సమాజసేవలో భాగస్వాములై, నవభారత నిర్మాణానికి పునాదిగా నిలవాలని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ విలువైన పౌరులుగా ఎదిగినప్పుడే మానవ జన్మ సార్థకం అవుతుందన్నారు . ప్రతి ఒక్కరూ అంటరాని స్వార్థాన్ని వదులుకున్నప్పుడే మహాత్ములు, మహనీయులు ఔతారు అన్నారు. అనంతరం ఆవిష్కరించిన పోలీస్ అమరవీరుల కవిత సారాన్ని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గారికి సత్యం గౌడ్ ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వోద్నల రాములు, మార్క్ అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో బీసీలకు అన్యాయం

- జీవో నెంబర్ 29 రద్దు చేయాలి
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్తో అడుగడుగున బీసీలకు అన్యాయాలు జరుగుతున్నాయని, అగ్రకులాల జనాబే లెక్కలు లేనప్పుడు, అగ్రకులాల్లో ఉన్న పేదలను ఏ విధంగా గుర్తిస్తారని ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 రిజర్వేషన్లు కట్టబట్టడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణలో జరుగుతున్న ప్రతి రిక్రూట్మెంట్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలో అన్యాయంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని గ్రూప్ వన్ నియామకాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని అన్నారు, బీసీలు మునుపటిలా లేరని సంపూర్ణ చైతన్యంతో ఐక్యమత్యంతో పోరాటాలు చేస్తామని బీసీలకు అన్యాయాలు జరుగుతే ఉపేక్షించేది లేదని అన్నారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలకు నష్టం చేసే కార్యక్రమాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు, వెంటనే ఆ చర్యలు మానుకోవాలని కోరారు. బీసీలు సంఘటితశక్తిగా పోరాటం చేయాలని పిలిపనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, నాయకులు పంజాల రేవంత్, కూరపాటి రామచంద్రం, సాగర్, రుతిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రిలో జిల్లా ఉప వైద్యాధికారి తనిఖీలు



**జగిత్యాల, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలోని బ్రైట్ ప్రైవేట్ హాస్పిటల్ ను మంగళవారం జిల్లా ఉప వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ టైంలో సమర్పించిన డాక్యుమెంటేషన్, అవైలబిలిటీ ఆఫ్ డాక్టర్స్, సిబ్బంది అందించిన వివరాల ప్రకారం అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు. ఎవరైనా అనుమతించిన విధంగా పరిమితులకు లోబడి సేవలు అందించాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో రిజిస్ట్రేషన్ టైం లో ఇచ్చిన సిబ్బందిని మార్చి కొత్తవారు వచ్చినప్పటికీ తమకు తెలియపరచకుండా వారితో సేవలు అందిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టీఐ కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్ టి ఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.. హుజురాబాద్ పట్టణ కమిటీ కన్వీనర్ ఇప్పలపల్లి చంద్రశేఖర్, కో కన్వీనర్ పశువుల స్వామి, పట్టణ సలహాదారు కాగిత రాములు, మండల కమిటీ కన్వీనర్ బెల్లి సతీష్, కో కన్వీనర్ మొలుగురి మొగిలయ్య, మండల కమిటీ సలహాదారులు బండ లక్ష్మారెడ్డి ,నియోజకవర్గం కో కన్వీనర్ కేదాసి శ్రీధర్, నియోజకవర్గ కోకన్వీనర్ పోలెపాక విల్సన్, సలహాదారుల కంకణాల జనార్ధన్ రెడ్డి లకు నియామక పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో తులసి లక్ష్మణమూర్తి, సంధ్యాల వెంకన్న, గూడూరు చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**జమ్మికుంట అక్టోబర్ 22బీ(నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన భోగం లక్ష్మి ఈనెల 18న తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళింది. ఫిర్యాదుదారు లక్ష్మి ఇంటికి దగ్గరలో ఉన్న తన కూతురిని అప్పుడప్పుడు ఇంటి వైపు చూడమని చెప్పి ఊరికి వెళ్ళింది. ఫిర్యాది కూతురు లక్ష్మి మంగళవారం ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండడం చూసి తల్లికి తెలుపగానే తల్లి లక్ష్మి వచ్చి చూడగా తొమ్మిది వేల నగదు 1100 రూపాయల వెండి వస్తువులు పోయినాయని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వరగంటి రవి తెలిపారు.

## పారామిత విద్యార్థుల మేధో సంపతి దినోత్సవ వేడుకలు




**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** స్థానిక పద్మ నగర్ లోని పారామిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు జాతీయ మేధో సంపత్తి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ వాణిజ్యం పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ పేటెంట్ కార్యాలయం, సిఎస్ఐ.ఆర్ శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా పరిషత్తు ఆన్లైన్ విధానం లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితిన్ తివారీ, హెడ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ గ్రూప్, ఐ.పి.ఆర్ లైసెన్సింగ్ ఎగ్జిక్యూటివ్ నిధి చద్దా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు మరియు అధ్యాపకులలో మేధో సంపత్తి సంస్కృతి ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా పరిషత్తు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. మేధో సంపత్తి హక్కు ఐ.పి.ఆర్ ఉత్సవం ప్రభుత్వం యొక్క ముఖ్యమైన కార్యక్రమాలలో ఒకటి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను పారామిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, డైరెక్టర్ హన్మంతరావు, ఐ.పి.ఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# బంగాళాఖాతంలో వాయుగుండంగా అల్పపీడనం

- తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం
- వంద కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- ఉభయ తెలుగు రాష్ట్రాల్రకు భారీ వర్ష సూచన

**అమరావతి/హైదరాబాద్, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ) :** ఈనెల 23,24వ తేదీల్లో ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి బుధవారం నాటికి తుఫాన్‌గా బలపడనుందని వెల్లడిరచింది. రెండు రోజుల పాటు ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. తీరం వైపు వెళ్లే కొద్దీ తుఫాన్ మరింత బలపడనున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను తీరందాటే సమయంలో గంటకు 100%-%110 కి.విరీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం అక్టోబరు 24, 25న పూరీ, సాగర్ ద్వీపం మధ్య తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావంతో అనకాపల్లి విజయనగరం, మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అల్లూరి జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు, మిగిలిన చోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డ్కెరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. అలాగే తెలంగాణలో రాబోయే రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గంటకు ఆరు కిలోవిరీటర్ల వేగంతో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని.. పారాదీప్‌కు 700 కిలోవిరీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా కదిలి తూర్పు మధ్య బంగాళాఖాతంలో బుధవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ వరకు తీవ్ర తుఫానుగా మారుతుందని హెచ్చరించింది. అదే రోజు రాత్రి, 25న ఉదయం ఒత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతమైన పూరీ, సాగర్ ద్వీపం మధ్య తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వస్తాయని.. గంటకు 100 నుంచి 120 కిలోవిరీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే, ఉపరితల ద్రోణి వాయుగుండం నుంచి దక్షిణ తమిళనాడు తీరం వరకు సగటు సముద్రమట్టానికి 1.5 కిలోవిరీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం రాష్ట్రంలో కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## తప్పు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు

- జీజీహెచ్‌లో సహనా కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ

**గుంటూరు, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ):** వైసీపీ ప్రభుత్వంలో తప్పు చేసిన వారిపై తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. గుంటూరులోని జీజీహెచ్‌లో బ్రెయిన్ డెడ్ అయిన తెనాలి యువతి సహన కుటుంబ సభ్యులను టీడీపీ నేతలు ఆలపాటి రాజా, నక్కా ఆనంద్ బాబు మంగళవారం పరామర్శించారు. తెనాలిలో 2 రోజుల క్రితం ప్రమాదానికి గురైన సహనాని పరామర్శించామని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. వైసీపీ నేతలు ఈ విషయంపై రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు, మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరుకు రేపు రావడం అంటే నవ్వొస్తుందని అన్నారు. వైసీపీ హయాంలో జరిగిన దాడులు, హత్యలు జగన్ మరచి పోయారేమో అనిపిస్తోందని విమర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు వైద్యులకు సూచించారని అన్నారు. సహనాకి అన్నిరకాల సహాయక వనరులు సత్వరమే అందిస్తామని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు భరోసా కల్పించారు, సహనా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడిరచారని మాజీ మంత్రి ఆలపాటి రాజా అన్నారు. సహనా కోసం ప్రభుత్వ వైద్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సహనా విషయంలో వైసీపీ రాజకీయ రంగు పులమడం సిగ్గుచేటు అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయిందని ఆలపాటి రాజా మండిపడ్డారు. బాధితులకు సహాయం అందడం లేదని వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.. రాష్ట్రంలో జగన్ రెడ్డి విద్వేషాలు సృష్టించాలని చూస్తే చంద్రబాబు చూస్తూ కూర్చోరని హెచ్చరించారు, జగన్ రెడ్డి గుంటూరు పర్యటన చేస్తే ఏమైనా భూమి బద్దలవుతుందా అని నిలదీశారు. సహనా విషయంలో నేరస్తులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సహనా కుటుంబ సభ్యులకు టీడీపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆలపాటి రాజా హామీ ఇచ్చారు.

## పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- కార్పొరేటర్ శాంత శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్)** : పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఓల్డ్ అల్వాల్ అయ్యర్ బస్తి లో మొక్కలు నాటిన శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ డివిజన్ లోని అయ్యర్ బస్తీలో స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, ఏ ఎమ్ హెచ్ ఓ రజినీతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ప్రభాకర్, కాలనీవాసులు పీకే నరసింహ, నరేందర్, స్వామి, శ్రీధర్, నరసింహులు ,సారథి, చంద్రశేఖర్, అరుణ, శ్రీలక్ష్మి, సురేఖ, ప్రశాంతి ,అరుణ స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, శరణ్ గిరి ,యాదగిరి గౌడ్ సాజిత్, తదితరులు పాల్గొన్నారు

## యువత రాజకీయాల్లోకి రావాలి

- ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న ఆశీర్వదిచండి
- ప్రసన్న హరికృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎమ్మెల్సీ అభ్యర్థి



**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** ప్రెస్ క్లబ్లులో జరిగిన మీడియా సమావేశానికి హాజరైన ప్రసన్న హరికృష్ణ విలేకరుల తో మాట్లాడుతూ, రాబోయే పట్టభద్రుల ఎన్నికల లో ఎంఎల్ సి గా పోటీచేస్తున్నాను, నేను గత 16 సంవత్సరాలుగా జూనియర్ కళాశాల అధ్యాపకునిగా, డిగ్రీ కళాశాల అధ్యాపకునిగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాను అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే మరోవైపు నేను గత 18 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలోని నిరుద్యోగ సమాజంతో అనుబంధం చెంది ఉన్నాను. విన్నర్స్ పబ్లికేషన్ సహౌదారుగా పోటీ పరీక్షల నిపుణునిగా అనేక పుస్తకాల రచనలోనూ క్లాసుల రూపంలోనూ కౌన్సిలింగ్ రూపంలోనూ గైడెన్స్ రూపంలోనూ కొన్ని వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దడంలో నా వంతు పాత్ర పోషించానని తెలుపుటకు సంతోషిస్తున్నాను. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యా సమాజ అభివృద్ధికి మెరుగైన మరింత నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించే లక్ష్యంతో నా పరిధిని మరింత విస్తృత పరుచుకోవడానికి నా 19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని పణంగా పెట్టి ఈ నెల 28వ తేదిన ఉద్యోగానికి రాజీనామా చేస్తూ రాబోయే ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలోకి దిగడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఉద్యోగిగా ఉద్యోగుల సమస్యల పట్ల పోటీ ప్రపంచంలోని నిరుద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగిన నేను శాసనమండలి వేదికగా సమస్యల పట్ల ప్రశ్నించడమే కాకుండా పరిష్కార దిశగా ప్రత్యామ్నాయ మార్గాలని చూపించడానికి కూడా ముందుంటానని మీడియా మిత్రుల ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాను నా ఈ ప్రయాణంలో తెలంగాణలోని పట్టబద్రులు అందరు ఉద్యోగులందరూ నాతో కలిసి నడుస్తారని నా గెలుపు భవిష్యత్తులో రాజకీయాల్లోకి రావాలనుకుని యువతకు ఒక మార్గదర్శనంగా నిలుస్తుందని ఆశిస్తూ మీ సంపూర్ణ మద్దతుతో గెలిపించండని కోరారు.

# డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

- నాడు ఐటి.. నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు
- అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం
- డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు
- డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా
- అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



**అమరావతి, అక్టోబర్ 22(ఆర్ఎన్ఎ) :** డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగునీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానవిరీలో భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు వినియోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతాంఅని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యతులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటి వద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలీసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నా రు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదరాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సిటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, విరీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యెచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్మర్మెషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమమంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహరం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపో యిందో డ్రోన్ లు పంపి తెలుసకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యావసాయం, మూళిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో విరీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్‌లను యుద్దాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడిరచింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడిరచటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

## జగన్ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం

- మండిపడ్డ హెూంమంత్రి అనిత

**అమరావతి, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ):** వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నాయకులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు..మంగళవారం టీడీపీ కార్యాయలంలో హెూం మంత్రి



వంగలపూడి అనిత విరీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిత విరీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థనును గాడిలో పెట్టడానికి వందల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గంజాయి పండిరచి వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. ఐదేళ్లలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా అని ప్రశ్నించారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినా నిందితులు దొరికేవారు కాదని అన్నారు. ఇప్పుడు ఘటన జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో మహిళపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఎందుకు పరామర్శించలేదని హెూం మంత్రి వంగలపూడి అనిత అడిగారు.

## లోకేశ్‌కు పరామర్శ



**అమరావతి, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ):** మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురయ్యారు. అయితే మంగళవారం వంగవీటి రాధాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన రాధాకృష్ణ కోలుకుంటున్నారు. ఢల్లీ పర్యటన ముగించుకుని మంత్రి లోకేష్ విజయవాడకు చేరుకున్నారు. తాడేపల్లి మండలం ప్రాతూరులోని వంగవీటి రాధాకృష్ణ ఇంటికి వెళ్లి లోకేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నారా లోకేష్ ఆకాంక్షించారు.

## ఏపీని అంధకారంలోకి నెట్టేశారు

- ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**కడప, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ):** ఏపీని మాజీ సీఎం జగన్ అంధకారంలో నెట్టివేశారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలో వీధిల్కెట్లు వెలగడం లేదని చెప్పారు.. ఈ విషయంపై పులివెందుల మున్సిపాలిటీ, విద్యుత్ అధికారులతో చర్చించారు. జగన్ ప్రభుత్వంలో రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకు పోవడం వల్లే నేడు పులివెందుల అంధకారంలో ఉందని చెప్పారు. పులివెందులను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన జగన్ రెడ్డి అధ్వానంగా తయారుచేశారని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. అభివృద్ధి ఫేరుతో కోట్లు ఖర్చు చేశారని ధ్వజమెత్తారు. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని అంధకారంలోకి నెట్టేశారని అన్నారు. నేడు రూ.27 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. ల్కెట్లు వెలగకపోవడం వల్ల కూటమి ప్రభుత్వం ల్కెట్లు ఆపివేసిందని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. వారం రోజుల లోపుల ల్కెట్లు వెలిగించాలనివిద్యుత్ అధికారులను ఆదేశించారు. లేనిపక్షంలో కూటమి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ వద్ద ఆందోళన చేపడతామని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## తిరుమల అన్నప్రసాద కేంద్రంలో తనిఖీలు

- భక్తులతో కలసి అదనపు ఈవో భోజనం



**తిరుమల, అక్టోబర్22(ఆర్ఎన్ఎ):** తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోజనం రుచి, నాణ్యత గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యత చాలా బాగుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి పాల్గొన్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రెండు కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపో యాయి. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 64,894 మంది భక్తులు దర్శించుకోగా 23,355 మంది తలనీలా లు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.82 ఆదాయం వచ్చిందని వెల్లడిరచారు.

## అనాధ ఆశ్రమ పిల్లలకు వాటర్ కూలర్ బహుకరణ



**కరీంనగర్, అక్టోబర్ 22(నినాదం న్యూస్) :** సామాజిక సేవలో భాగంగా మా మిత్ర మండలి తరపున హౌసింగ్ బోర్డ్ కాలనీ సుచిత్ర క్యాన్సర్ హాస్పిటల్ దగ్గరలో ఉన్న బాలికల అనాధ ఆశ్రమంలో వారికి వాటర్ కులర్, హాట్ వాటర్ సంబంధించిన వస్తువులు అవసరం ఉందని మా దృష్టికి తీసుకురాగా మా మిత్ర బృందంచే పాన్సర్ చేయడం జరిగినది. ఇలాంటి కార్యక్రమాలు ముందు, ముందు అనాధలకు ఇదేవిధంగా అందిస్తామని, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం మాట్లాడుతూ, మేమందరం ప్రతి అనాధ పిల్లలకు మా వంతు సహాయ,సహకారాలు అందిస్తామని మా మిత్ర బృందం తీర్మానించడం అయినదని తెలిపారు. ఆశ్రమం నిర్వాహకులు రాజి రెడ్డి పిల్లలందరి సమక్షంలో ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్,మాజీ కార్పొరేటర్ సాదావేణి శ్రీనివాస్, ఆది మల్లేశం పటేల్,కార్పొరేటర్ కుర్ర తిరుపతి, బొమ్మ మధు, కోలా శ్రీనివాస్, వెతుకు రజనీకాంత్, బట్టు వినోద్, బోయిన్పల్లి శ్రీనివాస్, బత్తిని రాజా గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో అన్ని విధాల కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారం అధికారులతో కలిసి ఏకలవ్య నగర్ గోపాల్ నగర్ లలో పాద యాత్ర నిర్వహించారు. అంతర్గత రోడ్లు దయనీయ స్థితిలో ఉన్నాయని ఈ ఈ శ్రీకాంతి కి కార్పొరేటర్ తెలిపారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని నాలుగు ఐదు రోజులకు ఒకసారి మాత్రమే నీరు సరఫరా అవుతుందని కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని వాటిపై చొరవ చూపాలని కాలనీవాసులు కోరారు. తక్షణమే డివిజన్ సమస్యలపై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఏఈ



రవళి, వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శేఖర్ , దేవేందర్, వెంకటేష్ గౌడ్, సుదర్శన్, పాల్గొన్నారు.

## ఒంటిమీద బట్టలు వేసుకుని మాట్లాడండి

- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు వర్మ హెచ్చరిక



**కాకినాడ, అక్టోబర్22 (ఆర్ఎన్ఎ):** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలపై పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాధవ్‌కి డ్రాయర్, బనియన్ పార్సిల్ పంపిస్తున్నానని ఎద్దేవా చేశారు. ముందు ఒంటివిరీద బట్టలు వేసుకుని గోరంట్ల మాధవ్ మాట్లాడితే బాగుంటుందని సెట్కెర్లు గుప్పించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని విమర్శించే హక్కు, స్థాయి మాధవ్‌కు లేదని ధ్వజమెత్తారు. అదనంగా వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలం తీసుకున్న వ్యక్తి జగన్ అని చెప్పారు. సూపర్ సిక్స్‌పై విమర్శలు చేస్తున్న మాధవ్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని వర్మ వార్నింగ్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌ను గ్రాండ్‌గా అమలు చేస్తుందని అన్నారు. అరగంట సమయం తీసుకునే వైసీపీ నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను విమర్శించే స్థాయి లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తాటతీస్తామని వర్మ తీవ్రంగా హెచ్చరించారు.

## గంజాయి సేవించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### యాంటీ నేరోటిక్స్ బ్యూరో ఏసిపి ఉపేందర్



**సుల్తానాబాద్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** గంజాయి సేవించి విలువైన జీవితాన్ని నాశనం చే సుకోవద్దనిఆంటీ నేరోటిక్స్ బ్యూరో ఏసిపి ఉపేం దర్ విద్యార్థులకు సూచించారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ,పీజీ కళాశాలలో మంగళ వారం విద్యార్థులకు గంజాయి,మాదక ద్ర వ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఎ స్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంటీ నేరోటి క్స్ బ్యూరో ఏసిపి ఉపేందర్ హాజరై, మాట్లాడు తూ...యువత మాదకద్రవ్యాలు గంజాయికి అల వాటై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.అ నంతరం సిఐ కృష్ణ మూర్తి, ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మ త్తు పదార్థాల వాడకం గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు ఫోన్ చేసి తె లియజేయాలని అన్నారు,అలాగే మత్తు పదర్థా లు వాడడం వలన ప్రమాదాలు గురైతారని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధుజ, ప్రిన్సిపల్ బండారి క మలాకర్, బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

## శ్రీవాణి కాలేజీలో ఉచిత వైద్య శిబిరం



**సుల్తానాబాద్, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీవాణి కాలేజీలో ఉచిత వై ద్య శిబిరాన్ని మంగళవారం గర్రెపల్లి పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఐ సి టి సి సెంటర్ కౌన్సిలర్ శంకర్ ఆ ధ్వర్యంలో 86 మంది ప్రజలకు బీపీ, షుగర్,విద్యా ర్థులకు రక్త హీనత,వివిధ రక్త పరీక్షలు తో పాటు హెచ్ ఐ వి స్క్రీనింగ్ చేశారు.అనంతరం అవసరం ఉన్నవారికి ఉచితంగామందులు పంపిణి చేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సిందూజ,కాలేజీ ప్రిన్సి పాల్ కమలాకర్,సూపర్ వైజర్. వెంకటరెడ్డి, ఏఎ న్ఎం.సరస్వతి, ల్యాబ్ టెక్నిషియన్ ఎండి గౌస్, ఆశాలురమాదేవి,స్వప్న పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు వివిధ వ్యాధులు,వాటి నివారణ, పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు.

## పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి

**-వచ్చే నెలలో సూపర్ వైజర్లు, ఎంపిక చేసిన టీచర్లకు శిక్షణ**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-22( నినాదం న్యూస్):** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో పూర్వ ప్రాథమిక విద్య పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లాలోనూ అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించేందుకు ముందుకు వచ్చినట్టు తెలిపారు. 3-6 ఏళ్ల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశాల బోధన, తదితర అంశాల పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 మంది ఎంపిక చేసిన టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరి ద్వారా ప్రతినెల నిర్వహించే సమావేశాలలో బోధన పద్ధతులపై ఇతర అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పిస్తారన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకి క్రీడా పాఠశాల విద్యార్థి ఎంపిక



**ఆసిఫాబాద్ అక్టోబర్ 22(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎం సాక్షి, జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక అయినట్లు క్రీడాల అధికారి బండ మీనా రెడ్డి తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఈనెల 25 నుండి 28 వరకు జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటున్నట్టు గిరిజన క్రీడా అధికారి బండమీనారెడ్డి, మరియు క్రీడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇటీవల అక్టోబర్ 7,8 తేదీలలో హనుమకొండ జె. ఎన్.ఎస్. స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జావీలిన్ త్రో లో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీల్లో బరిలోకి దిగుతున్నట్లు వారు తెలిపారు , అత్యున్నతమైన టెక్నిక్స్ తో శిక్షణ ఇస్తున్న అథ్లెటిక్ శిక్షకుడు విద్యాసాగర్ ని, సాక్షి లను , ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్. రమాదేవి , ఏసీఎంవో పి. ఉద్ధవ్ ఏటీడీఓ చిరంజీవి, జి సి డి ఓ శకుంతల, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్నాక విజయ్, సట్ల శంకర్ , గుండం లక్ష్మణ్, పాఠశాల శిక్షకులు అరవింద్, తిరుమల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కళ్యాణ లక్ష్మి..షాది ముభారక్ చెక్కుల పంపిణీ

- **ప్రతి గింజను కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం**
- **సన్న వడ్లకు రూ.500 బోనస్**

**ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి,అక్టోబర్ 22(నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన 60 మంది కళ్యాణ లక్ష్మి,షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.60,06,960 ల చెక్కులను స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి ఎంఎల్ఏ విజయ రమణారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం 3 వ సారి కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణి చేశామని చెప్పారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500లకే గ్యాస్,ఇవ్వడం జరిగిందని అన్నారు.అలాగే జూలపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నా చేశామని గుర్తుచేశారు.గత ప్రభుత్వం జూలపల్లి మండలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు.ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు.అలాగే బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని,రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో,ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని మండిపడ్డారు.ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని,మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ పది నెలలో 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని,రైతు భరోసాను అందిస్తామని,సన్న వడ్లకు ఈ సీజన్ నుండే 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల తహసీల్దార్, ఎంపిడిఓ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ సజావుగా సాగాలి

**-తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు**

**-కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా సమస్యలు రావొద్దు**

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్22( నినాదం న్యూస్):** ఖరీఫ్ ధాన్యం సేకరణ సజావుగా సాగాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏర్పాట్లు పై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలసి కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం శేఖర్ అన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఎక్కడ సమస్యలు తలెత్తొద్దని అన్నారు. జిల్లాలో 300 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గతానికి భిన్నంగా ఈ సీజన్లో సన్న , దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరం మేరకు గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలవారు. తూకం వేసిన ధాన్యం సంచులను ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, తేమ యంత్రాలు, వేయింగ్ మిషన్లు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, తాగు నీరు, కుర్చీలు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల పరిధిలో సాగు చేసిన వరిసాగు వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకుని దానికి అనుగుణంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి.సి.ఒ. శ్రీమాల,డి.ఆర్.డి.ఓ.రవీందర్, డి.ఎం.శ్రీకాంత్, డి.ఎం.ఓ.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# అయోడిన్ పై అవగాహన కార్యక్రమం



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 22 నినాదం న్యూస్ :** ప్రపంచ అయోడిన్ లోపల రుగ్మతల నివారణ దినోత్సవం భాగంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డా.హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కరపత్రాలను పోస్టర్లను రిలీజ్ చేయడమైనది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు మాట్లాడుతూ జిల్లాలోని బస్తీ దవఖానాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది ద్వారా పాఠశాలలు కాలేజీలలో చేపడుతున్నట్లు కేవలం అయోడిన్ ఉప్పును వాడాలని రోజుకు ఐదు గ్రాముల నుంచి ఉప్పును తీసుకోరాదు అయోడిన్ ఒక ముఖ్యమైన సూక్ష్మ పోషకము అయోడిన్ ఉప్పు వాడడం వలన మంచి శారీరక మానసిక ఆరోగ్యము పిల్లలు సరియైన పెరుగుదల చురుకుతనము ఉత్సవం మంచి జ్ఞాపకశక్తి సంగ్రాణ శక్తి సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల చదువుల్లో వయసుకు తగ్గ ప్రతిభ కనిపిస్తాయి కావున మనము మన ఇంట్లో ఎల్లప్పుడూ అయోడైజ్డ్ ఉప్పుని వాడుదాం పిల్లలు ఆరోగ్యంగా జీవించే హక్కును కాపాడుదాం అయోడేసిడ్ ఉప్పు వాడకపోతే ఈ క్రింది నష్టాలు జరుగుతది. గర్భస్ రామము మృత శిశు వు జననము గొంతువాపు అతి తక్కువ బరువుతో పుట్టే పిల్లలు చెవిటితనము మూగతనము బుద్ధి మాంద్యత చదువులో వెనుక పడడం జరుగుతుంది. కావున మన చేతిలో ఉన్న అయోడిజన్ ఉప్పును వాడటం వల్ల మనము వీటన్నిటికీ దూరంగా ఉంటాము కావున వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామాలలో తిరిగినప్పుడు ప్రజలలో అయోడిన్ ఉప్పు ప్రాముఖ్యతను తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుధాకర్ నాయక్ డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి, సూపరండెంట్ ప్రశాంతి డిపి లింగారెడ్డి సి హెచ్ఓ, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని వినతి




**బెల్లంపల్లి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని కొనో కార్పస్ మొక్కలు తొలగించాలని ఫారెస్ట్ డివిజనల్ అధికారికి ఎంసిపిఐయు పార్టీ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె,పట్టణాల సుందరీకరణ,పచ్చదనం కోసం రోడ్డుకు ఇరువైపులా డివైడర్ ల మధ్యలో,పల్లె ప్రకృతి వనాలలో నాటిన కోనో కార్పస్ మొక్కల వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు.వృక్ష శాస్త్రవేత్తలు తెలిపిన వివరాలు ప్రకారం ఈ మొక్కల వలన విషపు గాలులు వీస్తాయని,దీనివల్ల మానవాళికే కాకుండా,ప్రకృతికి కూడా నష్టం వాటిల్లుతుందని తెలిపారు.అంతేకాకుండా ఈ చెట్ల వల్ల శ్వాసకోస వ్యాధులు,అలర్జీలతో పాటు అనేక రక రకాల వ్యాధులు వస్తాయని,వీటి వేళ్ళు భూముల్లో కొన్ని వందల మీటర్ల లోపలికి వెళ్తాయని దీనివల్ల భూగర్భ జలాలు సైతం అడుగంటుకు పోతాయని,భూములో నుండి ఉండే డ్రైనేజీ వ్యవస్థ,పైపులైను అండర్ గ్రౌండ్ వైర్ సిస్టం దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారని తెలిపారు.ప్రమాదకరమైన ఈ మొక్కలను సంబంధిత అధికారులు వెంటనే తొలగించి వీటి స్థానంలో ఇతర మొక్కలు నాటాలని లేనిపక్షంలో ఎంసిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**-విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు,తరగతి గదులు,పాఠశాల ఆవరణను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి,మరమ్మత్తు పనులు చేపట్టి విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ క్రమంలో ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రిసెప్షన్ కౌంటర్, మందుల నిల్వలు,రిజిస్టర్లు,రికార్డులు,ఆసుపత్రిలో వివిధ వార్డులు సందర్శిం చారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు.అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటిస్తు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతు ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న తీరు,ఆసుపత్రిలో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు.మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,చైర్ పర్సన్ జక్కుల శ్వేత లతో మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.పారిశు ద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని,త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల కార్యచరణ సమర్థవంతంగా అమలు చేసే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు.

## ఎస్పిఎంపై సబ్ కలెక్టర్కు ఫిర్యాదు




**కాగజ్ నగర్ అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ కాగితం ఎందుకు ఓవర్ లోడ్ తో వస్తున్న లారీలపై చర్యలు తీసుకోవాలంటూ కాగజ్ నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ బాబు, సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా మూడుసార్లు లారీల్లో ఓవర్ లోడ్ కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు అధ్వానంగా తయారవుతున్నాయి స్వచ్ఛరమే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఆసిఫాబాద్ అక్టోబర్ 22(నినాదం న్యూస్ ):** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 31 వ తారీకు వరకు వివిధ కార్యక్రమాలను కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.దీనిలో భాగంగా తేదీ 24.10.2024న ఉదయం 9:30 గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏ. ఆర్.హెడ్ క్వార్టర్ లో అసిఫాబాద్ లో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు పోలీస్, ప్రజలు ఈ రక్తదాన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . ఈ రక్తదాన కార్యక్రమం వల్ల ఆపదలో ఉన్న వారికి, అత్యవసర శస్త్ర చికిత్సలలో రక్తం అవసరమైన వారికి సహాయపడుతుందని తెలిపారు.వారి జీవితాలను నిలబెట్టిన వారు అవుతారని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు.

## నియోజవర్గంలో నెలకొన్న రైల్వే సమస్యలు పరిష్కరించాలని వినతి



**బెల్లంపల్లి అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి రైల్వే సమస్యల పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సికింద్రాబాద్ అరుణ్ కుమార్ జైన్ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ జనరల్ మేనేజర్ తో మాట్లాడుతు రేచిని రోడ్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పొడిగింపు,సింగరేణి రామగిరి రైలు హాల్టింగ్ సౌకర్యం,మౌలిక సదుపాయాల గురించి ఆయనతో మాట్లాడారు.అందుకు దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ సానుకూలంగా స్పందించి అధికారులతో డిఈ వామన్ మూర్తి,డిజిఎం విశాల్ లతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తాండూరు మండల కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి,గట్టు మురళీధర్,సాలిగామ బానయ్య రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్రమ కార్యక్రమాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తాం : ఎస్పీ డివి శ్రీనివాసరావు

ఆసిఫాబాద్ అక్టోబర్ 22(నినాదం న్యూస్ ) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ కార్యక్రమాల నిర్మూలనలో భాగంగా అక్రమ కార్యక్రమాలకు పాల్పడే వారిపై పీడియాక్ట్ నమోదుకు చేస్తామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు . అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేయడం, అక్రమంగా పశువుల రవాణా, అక్రమంగా ఇసుకను రవాణా చేయడం, గంజాయి, మట్కా, గుట్కా, గ్యాంబ్లింగ్ వంటి వాటికి పాల్పడే వారిని గుర్తించి తరచూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై పిడి చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు సమాచారం ఉంటే 100 లేదా 8712670505 గానీ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ - ఎస్సై నిర్లక్ష్యం వల్లే గంగారెడ్డి హత్య : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మారు గంగారెడ్డి కుటుంబానికి కాంగ్రెసు పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గంగారెడ్డి హత్యకు గురైన విషయాన్ని తెలుసుకున్న లక్ష్మన్ కుమార్ నియోజకవర్గంలో తన పర్యటనను రద్దు చేసుకుని హుటాహుటిన జగిత్యాలకు చేరుకుని జీవన్ రెడ్డితో కలిసి పోస్ట్ మార్టం గదిలో ఉన్న గంగారెడ్డి మృతదేహాన్ని చూసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.మృతుడు గంగారెడ్డిని క్రిమినల్ చంపుతానని పోస్టులు పెట్టిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల రూరల్ ఎస్సైకి వివరించిన అతనిపై చర్యలు తీసుకోకపోవడం తోనే ఈ దారుణం జరిగిందని, చాలా బాధాకర మని పేర్కొన్నారు. కాంగ్రెసు కార్యకర్త హత్యకు గురికావడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన ఆవేదనను అర్థం చేసుకున్నానని విప్ వివరించారు. కాంగ్రెసు కార్యకర్తలు భయపడాల్సిన అవసరంలేదని పార్టీ అండగా నిలుస్తున్నదన్నారు. గంగారెడ్డిని చంపుతానని బహిరంగంగా నిందితుడు పేర్కొన్నప్పటికి రూరల్ ఎస్సై పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఇంత దారుణం జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

నిందితుడిగా అనుమా నిస్తున్న వ్యక్తి రెండు రోజుల క్రితం జగిత్యాల రూరల్ ఎస్సైతో మాట్లాడినట్లు మాకు సమాచా రం ఉందని ఎస్సై కాల్ డేటా కాల్ డేటా పరిశీ లించాలని పోలీసులను జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. హత్య వెనుక ఎంత పెద్దవా రున్న చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై ఇంటెలి జెన్స్ ఐజి,డిఐజి లకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు, సీఎం సలహాదారుడి దృష్టికి తీసుకెళ్లానని స్పష్టం చేశారు.

# ఓదెల మండల కేంద్రంలోని రోడ్లకు మహర్దశ

### అభివృద్ధిలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 22 నినాదం:** కాంగ్రెస్ ప్రభుత్వంలో హయంలో రోడ్ల అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఎంఎల్ఏ విజయ రమణారావు అన్నారు. మంగళవారం ఓదెల మండలం కేంద్రంలోని మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్లే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం కోసం ముందుకు పోవడం జరుగుతుందని,రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లకు సంబంధిత శాఖ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, గ్రామస్తులతో కలిసి ఎంఎల్ఏ పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓదెల గ్రామస్తుల సహకారంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగలానే ఆకాంక్షతోని, గ్రామంలో పెద్దలందరు కూడా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.అలాగే గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, కార్యదర్శి, కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్, చీకట్ల మొండయ్య, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ ఈటెల రాజేందర్

- పూజారికి మెరుగైన వైద్యం అందించండి
- కష్టంలో ఉన్న పూజారి కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీ
- ఈటెల నిండు నూరేళ్లు చల్లగా బతకాలి : పూజారి కుటుంబం



**జమ్మికుంట, అక్టోబర్ 22 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెం ఆంజనేయ స్వామి ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన వేద బ్రాహ్మణుడు తులసి రఘురామ శర్మ నాడీ వ్యవస్థలో తీవ్ర ప్రభావం చూపే జి బి ఎస్ వ్యాధికి గురై హైదరాబాదులోని యశోద హాస్పటల్లో చికిత్స నిమిత్తమై తరలించగా వైద్యానికి అయ్యే ఖర్చు 20 లక్షల రూపాయలు అవుతాయని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు కట్టలేని ఆ నిరుపేద కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది. జమ్మికుంట పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన వ్యాపారులు మానవత్వం చాటుకున్న వారికోసం వారికి తోచినంత సహాయాన్ని ఫోన్ పే ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు కాగా వైద్యం కోసం మరింత డబ్బులు కావడంతో పూజారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన ఈటెల అభిమానులు బిజెపి శ్రేణులు ఈ విషయాన్ని మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ పూజారికి వైద్యం అందించాలని ఆ వైద్యానికి అయ్యే ఖర్చులను తానే భరిస్తా నని చెప్పి తన ఉదారతను చాటుకున్నారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న పూజారి కుటుంబానికి ఈటెల అండగా నిలబడ్డా రని ఈ కార్యక్రమంలో తులసి రాజేందర్ శర్మ బిజెపి నాయకులు ఊడుగుల మహేందర్ పొనగంటి రవికుమార్ ఆకుల పోచయ్య రావుల మహిపాల్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జనం మెచ్చిన నేత ఈటల రాజేందర్...**

హుజురాబాద్ నియోజకవర్గం లో ఈటెల రాజేందర్ పేరు చెబితే ఇప్పటికి కూడా ఆయన అభిమానులు ప్రజలు చేతులెత్తి మొక్కుతారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ళు ఏ పార్టీ వారు మన పార్టీ వారైనా అని చూడకుండా కష్టం వచ్చిందంటే మీకు అండగా నేను ఉన్నాను అంటూ ఎన్నో కుటుంబాలకు ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన గొప్ప మనసున్న మహారాజు ఈటల రాజేందర్. ఇప్పటికీ ఈటల రాజేందర్ హుజరాబాద్ నియోజకవర్గం తో సంబంధం లేకున్నప్పటికీ ఇక్కడి నుండి వెళ్లి ఈటెల ను కలిస్తే వారిని కాదనకుండా తనకు తోచిన సహాయం చేస్తూ ఆయన గొప్పతనాన్ని చాటుకుంటున్నారు. ఓట్ల సమయంలో ప్రజలతో పని తప్ప ప్రజల కష్టాలను పట్టించుకునే నాయకుడే లేదు. ఒక



నిరుపేద కుటుంబానికి చెందిన పేద బ్రాహ్మణుడు ఖరీదైన వ్యాధితో బాధపడుతూ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తూ సోషల్ మీడియా ద్వారా పత్రికాముఖంగా సహాయం చేయాలని ఆ పూజారి కుటుంబం వేడుకున్నప్పటికీ ఏ ఒక్క నాయకుడు కూడా స్పందించకపోవడం శోచనీయం. ఈ విషయాన్ని ఈటల రాజేందర్ కు ఆయన అభిమానులు తెలపడంతో వెంటనే స్పందించిన ఈటల పూజారి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం నేనే భరిస్తానని వైద్యం అందించి ఆయన ప్రాణాలను కాపాడాలని డాక్టర్లకు సూచించిన మానవతా వాది ఈటల రాజేందర్. ఇలాంటి నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు. మొదటి నుండి కూడా ఈటల రాజేందర్ అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఆర్ వి ఎం హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించి ఎంతోమంది రోగులకు మెరుగైన వైద్యం అందించారు. రాజకీయాలకు అతీతంగా అడిగిన వెంటనే సహాయం అందించిన ఈటెల రాజేందర్ ను ఈ ప్రాంత వాసులు దేవుడని చేతులెత్తి మొక్కు తున్నారు.

# బంగారుపతకం సాధించిన భద్రాద్రి పోలీసు జాగిలం 'జూనో'

**అభినందించిన భద్రాద్రి ఎస్పి రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిథి (నినాదం):** ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ - 2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్స్‌ప్లోజీవ్స్)ను కనిపెట్టే విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ జాగిలం జూనో బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజు మంగళవారం జూనోని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో జూనో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఈ ఎస్పి తెలిపారు. జూనో హ్యాండ్లర్ హుస్సేన్‌ను కూడా ప్రశంసించారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనోకు ఎస్పి



రివార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఆర్ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్



దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు.

## పొట్టేల్ ప్రమోషన్లలో అనన్య నాగళ్ల

**ఓ మంచి చిత్రం... ఆదరించడని వినతి**

అనన్య నాగళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'పొట్టేల్' అక్టోబర్ 25న విడుదల కానున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. కమిట్‌మెం ట్‌ను ఎదుర్కొన్నారాఅన్న సామాజిక మాధ్యమాల వేదిక గానూ తీవ్ర చర్చకు దారి తీసింది. తాజాగా ఈ అంశంపై అనన్య మాట్లా డారు. ఇంత డైరెక్ట్‌గా వేదికపై ఉన్న నటిని సున్నితమైన అంశంపై ఎలా ప్రశ్నించారని ఇంటికి వెళ్లాక కూడా ఆలోచించాను. అప్పుడు నాకు ఒక్కటే అనిపిం చింది. 'సంస్కారం అనేది ఉంటే ఇలాంటి ప్రశ్నలు వేయరు కదా' అనుకున్నా. నటిగా గుర్తింపు తెచ్చుకో వాలనేది నా కల. 5 సంవత్సరాల నుంచి దీని కోసం నేను ఇంట్లో ఫైట్ చేస్తున్నా. 'ఇండస్ట్రీలోకి వెళ్లి కుటుంబం పరువు తీసేసింది' అని కొందరు ఆలోచిస్తుంటారు. కానీ, 'పొట్టే ల్' చూసిన తర్వాత మా ఇంట్లో వాళ్లందరూ గర్వంగా ఫీలవుతారనుకున్నా. 'ఇంత గొప్ప సినిమాలో మా అమ్మాయి నటించింద'ని మా అమ్మ అందరితో చెబుతారని చాలా ఆనందించాను. అలాంటప్పుడు ఈ ప్రశ్న వేసి ఆనందం లేకుండా చేశారు. ఇప్పుడు నేను సక్సెస్ అయినా.. కమిట్‌మెంట్‌కు అంగీకరించాను కాబట్టి సక్సెస్ అయ్యా నని అందరూ అనుకుంటారు. ఇప్పుడు మళ్లీ బంధువులందరూ ఇదే విష యం మా అమ్మను అడు గుతారు. హీరోయిన్లు మేకప్ వేసుకుని.. ఎప్పుడూ నవ్వుతూనే ఉంటున్నంత మాత్రాన వారికి హృ దయం ఉండదు, ఫ్యామిలీ ఉండదని కాదు. మమ్మల్నీ గౌరవించండని పేర్కొన్నారు.

## రికార్డ్ ప్రీ రిలీజ్ బిజినెస్..

**తొలి భారతీయ సినిమాగా అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్..!**

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక వార్తతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. తాజాగా ప్రీ రిలీజ్ బిజినెస్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచి సరికొత్త బెంచ్ మార్క్ నమోదు చేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.1000 కోట్లకుపైగా ప్రీ రిలీజ్ బిజినెస్‌తో అరుదైన రికార్డును నమోదు చేసినట్టు ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. ఈ బిజినెస్‌లో కేరళ-రూ.20 కోట్లు, రూ.120 కోట్లు, రూ.275 కోట్లు, రూ.65 కోట్లు, రూ.85 కోట్లుగా నమోదైన ట్టుగా ఇన్‌సైడ్ టాక్. ఈ మొత్తంలో నాన్ థ్రియాట్రికల్ రైట్స్ రూ.460 కోట్లు , డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్- రూ.275 కోట్లు, శాటిలైట్ రైట్స్- రూ.120 కోట్లు, మ్యూజిక్ రైట్స్ - రూ.65 కోట్లు. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## 31న వస్తున్న కిరణ్ అబ్బవరం క... మూవీ



కిరణ్ అబ్బవరం కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క . సుజిత్-సందీప్ డైరెక్ట్ చేస్తున్నారు. 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కు తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న దీపావళి కానుకగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్ చేయనున్నారు మేకర్స్. మిస్టరీ, థ్రిల్లింగ్, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో క ప్రపంచంలో మిమ్మల్ని ముంచెత్తడానికి అంతా సిద్ధంగా ఉంది.. అంటూ ట్రైలర్‌ను అక్టోబర్ 24న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. డార్క్ షేడ్స్‌లో ఎండిన చెట్ల మధ్యలో అనుమానాస్పద ఆకారం.. దానిపై గొడ్డలి లాంటి ఆయుధం నీడ కనిపిస్తున్న విజువల్స్ ట్రైలర్‌తో పాటు సినిమాపై సూపర్ క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. టైం ట్రావెల్ స్టోరీ చుట్టూ తిరిగే క చిత్రం నుంచి విడుదలైన రషెస్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో 2018 ఫేం తాన్వి రామ్, గం గం గణెళిశా ఫేం నయన్ సారిక ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# బేర్'మన్న ఇండెక్స్‌లు..

మార్కెట్

### ఒక్క రోజే రూ.9.19 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హాంఫట్..!


దేశీయ స్టాక్ మార్కెట్లు 'బేర్' మనడంతో మంగళవారం ఒక్కరోజే దేశీయ ఇన్వెస్టర్ల సంపద రూ.9.19 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ మంగళవారం 930.55 పాయింట్ల నష్టంతో 80,220.72 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1001.74 పాయింట్ల పతనంతో 80,149.53 పాయింట్లకు చేరుకుంది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9,19,374.52 కోట్లు నష్టపోయి రూ.4,44,45,649.22 కోట్ల (5.29 లక్షల కోట్ల డాలర్లు) వద్ద స్థిర పడింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐలు) విక్రయించకపోయినా, దేశీయ ఇన్వెస్టర్లలోనే అనిశ్చితి నెలకొంది.



బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, లార్సెన్ అండ్ టర్బో, ఎన్టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ-30 లోని 3428 స్టాక్స్ నష్టపోగా, 559 షేర్లు లాభంతో ముగి శాయి. మరో 71 షేర్లు యధాతథంగా స్థిర పడ్డాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్ 3.81 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్ 2.52 శాతం నష్టంతో ముగిశాయి. ఇండస్ట్రీయల్ సెక్టర్ 3.51 శాతం, రియాల్టీ 3.29, మెటల్ 2.99, కమోడిటీస్ 2.80, పవర్ 2.64, యుటిలిటీస్ 2.84, టెలీ కమ్యూనికేషన్ 2.63, కన్జూమర్ డిస్క్రిషనరీ 2.54 శాతం నష్టాలతో ముగిశాయి.

# దీపావళికల్లా బంగారం లక్ష.. సామాన్యులకు షాక్..?!

ఫెస్టివ్ సీజన్, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు భగభగ మండుతున్నాయి. అనునిత్యం కొత్త రికార్డులు నెలకొల్పుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 వృద్ధి చెంది ఫ్రెష్ ఆల్ టైం రికార్డు ధర రూ.81 వేల మార్క్‌కు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1500 పెరిగి రూ.లక్ష మార్కును దాటేసింది. వరుసగా ఐదో రోజు కిలో వెండి ధర రూ.1,500 వృద్ధితో రూ.1.01 లక్షలకు చేరుకున్నది. సోమవారం కిలో వెండి ధర రూ.99,500 వద్ద స్థిర పడింది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే దీపావళి నాటికి కిలో వెండి ధర రూ.1.1 లక్షలు, తులం బంగారం ధర రూ.లక్షకు చేరుతుందని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారు. 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం సోమవారం 79,650 వద్ద నిలిచింది. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ కాంట్రాక్ట్స్ తులం ధర రూ.78,247 పలికితే, డిసెంబర్ డెలివరీ కిలో వెండి ధర రూ.98,330 వద్ద నిలిచింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్



ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం 2747.10 డాలర్లు, ఔన్స్ వెండి ధర 34.41 డాలర్లు పలికాయి.

# ఇన్వెస్టర్లకు ఎదురుదెబ్బ

### తొలి రోజే ఏడు శాతం నష్టపోయిన హ్యుండాయ్..!

దేశీయ స్టాక్ మార్కెట్లలో హ్యుండాయ్ మోటార్ ఇండియా మంగళవారం లిస్టయింది. అయితే ఇష్యూ ధర కంటే ఎన్ఎస్ఈలో ఆరు శాతం నష్టంతో ట్రేడయింది. దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా షేర్ ఐపీఓలో రూ.1960గా నిర్ణయించగా, మంగళవారం రూ.1844.65 వద్ద ట్రేడయింది. హ్యుండాయ్ మోటార్ ఇండియాలో హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్ తన 17.5 శాతం వాటాను విక్రయించింది. మంగళవారం స్టాక్ ధర రూ.1,934 వద్ద ట్రేడయింది. ఇక ట్రేడింగ్ ముగిసే సమయానికి హ్యుండాయ్ మోటార్ షేర్ విలువ 7.1 శాతం నష్టంతో రూ.1820.40 వద్ద సెటిలైంది. బీఎస్ఈలో ఇంట్రాడే ట్రేడింగ్ లో స్వల్పంగా రూ.1968.80 లకు పెరిగి, రూ.1,807.05లతో కనిష్టానికి పడిపోయింది. 330 కోట్ల డాలర్ల నిధుల సేకరణ లక్ష్యంతో హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓకు వెళ్లింది. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741